
www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 1 జనవరి 2023

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ





కడియం పల్లవెంకన్న నర్సరీలో పూలతో నూతన సంవ్సతరానికి స్వాగతం

'రాజోలు' బరిలో నిలిచేదెవరో ?



రాపాక వరప్రసాదరావు



బొంతు రాజేశ్వరరావు

- హీటెక్కిన్న రాజోలు రాజకీయం..!
- టిడిపి, జనసేన కలిసి పోటీ
- మరలా విజయంపై జనసేన కసరత్తు
- పట్టు కోసం వైసిపి పాట్లు



డాక్టర్ రాపాక రమేష్‌బాబు



మట్టా శైలజ

ఎపిలో.. 2019లో జరిగిన ఎన్నికల్లో జనసేన గెలిచిన ఏకైక సీటు.. రాజోలు. ఇక్కడ.. జనసేన టిక్కెట్ మీద గెలిచిన ఎంఎల్ఎ .. ఇప్పుడు వైసిపితో ఉన్నారు. గత ఎన్నికల్లో వైసిపి నుంచి పోటీ చేసిన అభ్యర్థి.. ఈసారి జనసేన నుంచి రంగంలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ తరఫున ఎవరు బరిలో నిలవబోతున్నారు?

ప్రజాశక్తి -రాజోలు

జిల్లాలో అత్యంత సుందరమైన ప్రాంతం రాజోలు నియోజక వర్గం. సముద్రతీర ప్రాంతం.. ప్రసిద్ధి చెందిన అంతర్వేది శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయం ఉన్న ప్రాంతం. 1952లో ఈ నియోజకవర్గం ఏర్పడింది. అప్పటి నుంచి ఇప్పటిదాకా 15 సార్లు ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం కోనసీమ జిల్లాలో ఎస్‌సి రిజర్వ్‌డ్ సెగ్మెంట్‌గా ఉంది రాజోలు. అంతటి వైసిపి వేవ్‌లోనూ.. రాజోలులో జనసేన జెండా ఎగిరింది. అంతేకాదు.. ఎపి మొత్తంలో జనసేన గెలిచిన ఏకైక సీటు.. రాజోలు మాత్రమే. ఈ సెగ్మెంట్‌లో మొత్తం నాలుగు మండలాలున్నాయి.. అవి.. సఖినేటిపల్లి, మలికిపురం రోజాలు, మామిడికుదురు. నియోజకవర్గంలో మొత్తంగా లక్షా 86 వేల ఓట్లు ఉన్నాయి. గత ఎన్నికల్లో స్టేట్ మొత్తంలో ఫ్యాన్ హవా కనిపించినా.. రాజోల్లో మాత్రం గాజు గ్లాసే గెలిచింది.

2019 ఎన్నికల ఫలితాల తర్వాత..

ఎపి మొత్తం వైసిపి ప్రభంజనం గురించి ఎంత మాట్లాడుకుందో.. రాజోలులో జనసేన విజయం గురించి కూడా అంతే చర్చించింది. ఇక్కడ సిట్టింగ్ ఎంఎల్‌ఎగా ఉన్న రాపాక వరప్రసాదరావు. తొలిసారి జనసేన నుంచి ఎంఎల్‌ఎగా గెలిచారు. అంతకముందు.. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి గెలిచారు. 2019 ఎన్నికల్లో.. వైసిపి అభ్యర్థిపై కేవలం 814 ఓట్ల స్వల్ప మెజారిటీతో.. గట్టెక్కారు రాపాక వరప్రసాద్. అయితే.. తర్వాత మారిన రాజకీయ పరిణామాలతో.. రాపాక అధికార వైసిపి పంచన చేరారు. అభివృద్ధి కోసం.. అధికార పార్టీతోనే ఉండాలని చెప్పి.. అధికారికంగా.. అధికార పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం మొదలుపెట్టారు. తాను గెలిచింది.. జనసేనకున్న ఇమేజ్ వల్లే.. జనసైనికుల కష్టం వల్లో కాదని.. సొంత ఇమేజ్‌తోనే గెలిచానని.. చాలా సార్లు చెప్పారు. దాంతో.. జనసేన క్యాడర్‌కు.. ఎంఎల్ఎకు మధ్య దూరం పెరిగింది. అక్కడి నుంచి.. వైసిపిలో బలం పెంచుకోవడంపై ఫోకస్ పెంచారు. అందులో భాగంగానే.. తన కొడుకుని వైసిపిలో చేర్చారు రాపాక. ఆయన మాత్రం వైసిపి కం డువా కప్పుకోకుండా అనధికారికంగా ఆ పార్టీలో కొనసాగుతున్నారు.

వైసిపి 'రాపాక'కు టిక్కెట్ ఇచ్చేనా?

రాజోలు ఎంఎల్ఎ రాపాక.. తరచుగా ఏదో ఒక వివాదంతో వార్తల్లో నిలుస్తూ ఉంటారు. ఓ పక్క జనసైనికులతో విరోధం.. మరో వైపు పూర్తిస్థాయి వైసిపి క్యాడర్ తనతో లేకపోవడంతో.. రాపాక కొంత ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. అయితే.. రాజోల్లో ఎస్‌సిలు, కాపుల ఓట్లు దాదాపుగా సమానంగానే ఉన్నప్పటికీ.. క్షత్రియ సామాజికవర్గం ఓట్లు డిసైడింగ్ ఫ్యాక్టర్‌గా ఉన్నాయనే టాక్ వినిపిస్తోంది. వాళ్లంతా.. రాపాకకు మద్దతుగానే ఉండటంతో.. ఆయనకే గెలుపు అవకాశాలున్నాయనే టాక్ వినిపిస్తోంది. అయితే.. వైసిపి ఆయనకు టిక్కెట్ ఇస్తుందా.. లేదా.. అన్నదే ఆసక్తిగా మారింది.అయితే ఇటీవల అధిష్టానం అమలాపురం ఎంపి అభ్యర్థిగా పోటీ లో నిలపాలని చూస్తోంది. దీంతో రాజోలు వైసిపి నుండి మాజీ కో అర్డినేటర్ మట్టా శైలజ, మలికిపురం జెడ్‌పిటిసి సభ్యురాలు బళ్ల ప్రసన్నకుమారి టిక్కెట్ కోసం తమ ప్రయత్నాలు మొదలు పెట్టారు. దీంతో రాజోలు వైసిపి అభ్యర్థి ఎవరనేది ఇంకా తెలియని విషయం.

జనసేన టికెట్ రేసులో డాక్టర్ బాబు

మరోవైపు.. గత ఎన్నికల్లో వైసిపి నుంచి పోటీ చేసిన బొంతు రాజేశ్వరరావు.. ప్రస్తుతం జనసేనలో ఉన్నారు. ఈసారి చింతలమోరి సర్పంచ్ డాక్టర్ రాపాక రమేష్ బాబు నాలుగేళ్లగా పార్టీ కోసం పనిచేస్తూ పలు సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహించారు.ఈయనకు పార్టీ కింద స్థాయి కార్యకర్త నుంచి నాయకుల వరకు పూర్తి మద్దతు ఉంది. దీంతో అతనికే సీటు ఉందనే ప్రచారం జరుగుతోంది. అయితే.. ఇదే సమయంలో.. ఓ మాజీ ఐఎఎస్ కూడా జనసేన నుంచి టికెట్ రేసులో ఉన్నారు. టిడిపి పొత్తులో భాగంగా ఇక్కడ బలంగా ఉండటంతో.. ఇక్కడ మళ్లీ జనసేన అభ్యర్థినే బరిలోకి దించుతారనే టాక్ వినిపిస్తోంది.

పార్టీ సీటు కోసం గొల్లపల్లి ఎదురు చూపు

రాజోల్లో టిడిపి విషయానికొస్తే.. 2014లో ఇక్కడ టిడిపి గెలిచింది. గత ఎన్నికల్లో టిడిపి తరఫున మాజీ ఎంఎల్ఎ గొల్లపల్లి సూర్యారావు పోటీ చేసినా.. స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. ప్రస్తుతం.. ఆయన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ.. క్యాడర్‌లో జోష్ తగ్గకుండా చూస్తున్నారు. మరోవైపు.. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం దృష్టి పెట్టారు. అయినప్పటికీ.. సూర్యారావుపై కొంత వ్యతిరేకత ఉందనే చెప్పాలి.ప్రస్తుతం టిడిపి- జనసేన మధ్య పొత్తు కుదిరింది. దీంతో టిడిపి అభ్యర్థిని గనక బరిలోకి దించితే.. అతనే గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే టాక్ వినిపిస్తోంది.అయితే రాష్ట్రంలో మొదటి గెలిచిన ఏకైక స్థానం రాజోలు ను జనసేన పార్టీ వదులుకునే పరిస్థితిలో లేదు.

నూతన సంవత్సర సందడి



మండపేటలో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన కేకులు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నూతన సంవత్సర సందడి నెలకొంది. పట్టణాల్లో, గ్రామాల్లో పువ్వుల, పండ్ల దుకాణాలు కిటకిటలాడాయి. కేకులు, బొకేల విక్రయాలు అత్యధికంగా జరిగాయి.

మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కొత్త సంవత్సర వేడుకల సందడి ఆదివారం ప్రారంభమైంది. కొత్త సంవత్సరానికి స్వాగతం చెప్పడంలో భాగంగా యువత కేకులు కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో కేకులకు డిమాండ్ పెరిగింది. అంతేకాకుండా నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ఇల్లు, కార్యాలయాలను అలంకరించడంతోపాటు వివిధ రకాల రంగులతో వెల్కమ్ బోర్డులు ఏర్పాటు చేశారు ప్రజలు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, స్నేహితులు, శ్రేయోభిలాషులకు అందించే బొకేలు, పండ్లను విక్రయించేందుకు వ్యాపారులు సిద్ధం చేశారు. ప్రజాప్రతినిధులు నాయకులు ఇళ్లకు వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు అభిమానులు సిద్ధమవుతున్నారు. నూతన సంవత్సర వేడుకలలో భాగంగా మండపేట పట్టణ పరిధిలోని 20వ వార్డులో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి వార్డు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రీటింగ్స్ పంచిపెట్టారు. 2024 సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆమె కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాలింగి కమల తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆయా గ్రామాలలో ఆదివారం నూతన శోభ నెలకొంది.గ్రామ కూడళ్లఓ పుష్పగుచ్ఛాలు, పూల దుకాణాలు, రంగుల దుకాణాలు వెలిశాయి.ఇళ్ల ముందు నూతన సంవత్సర స్వాగతం పలుకుతూ రంగురంగుల ముగ్గులు వెలిశాయి.

ఆలమూరు నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ అన్నారు. పోలీసు ఆంక్షలను ఎవరైనా అతిక్రమించినాకఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.



ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి సెంటర్లో పువ్వుల దుకాణాలు

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి -అమలాపురం



కలెక్టర్ హిమాన్సు శుక్లా

జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ హిమాన్సు శుక్లా 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. 2024 సంవత్సవరం మనందరికీ కొత్త ఆరంభాలు కొత్త అవకాశాలను, ఆశలను తేవాలని స్వాగతం పలుకుతూ నూతన సంవత్సరంలో అందరికీ మరింత మంచి జరగాలని ఆకాంక్షించారు. తీసేందుకు సైన్స్ ఫెయిర్లు పోటీలనిర్వహణ తోపాటుగా వివిధ క్రీడా అంశాలు, సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభను చాటుతూ నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్క ర్ కోనసీమ జిల్లాకు రాష్ట్ర స్థాయిలో విశిష్ట గుర్తింపు లభించేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

ప్రజాశక్తి -అమలాపురం



పినిపే విశ్వరూప్, మంత్రి

జిల్లా ప్రజలందరికీ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విశ్వరూప్ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో సిఎం జగన్ నాయకత్వంలోని వైయస్ఆర్‌సిపీ ప్రభుత్వం మరల రాబోతుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి జరుగుతోందని అన్నారు. నవరత్నాలతో పేదల కుటుంబాలలో సిఎం జగన్ వెలుగులు నింపారని ఆనంద వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరం ప్రజలందరికీ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

ప్రయివేటు వర్కర్లతో చెత్త సేకరణ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

మున్సిపాలిటీకి చెందిన ప్రజారోగ్య సిబ్బంది(కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ కార్మికులు) నిర్వధిక సమ్మెలో పాల్గొంటున్న దష్ట్యా పారిశుధ్య నిర్వహణకు తాత్కాలికంగా ప్రయివేటు సిబ్బందితో పారిశుధ్య పనులు చేపట్టినట్లు ముమ్మిడివరం నగర పంచాయతీ కమిషనర్ జి.లోవరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని వ్యాపారస్తులు, దుకాణ దారులు, వాణిజ్య సంస్థల యాజమాన్యం మరియు గహస్తులు ఏ విధమైన చెత్తను రోడ్ల పైన, మురుగు కాలువలు పై వేయరాదని సూచించారు. జనవరి 1 నుంచి ప్రవేట్ వర్కర్లు మీ ప్రాంతాలకు ట్రాక్టర్ల పై వచ్చినపుడు చెత్తను వారికి అందించాలని కోరారు. అత్యవసరమైతే 08856 295266,88974 28 585 , 78428 01328 నంబర్ల ను సంప్రదించాలని కోరారు.



బహుమతులు అందజేస్తున్నజివి.రావు తదితరులు


స్కాలర్‌షిప్ టెస్టులో విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రతిభావంతులైన విద్యార్థులకు పట్నంలోని మోడరన్ హై స్కూల్ ఏర్పాటు చేసిన స్కాలర్షిప్ టెస్ట్ లో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా మోడరన్ అధినేత లయిన్ జివి.రావు మాట్లాడుతూ.72 గ్రామాలకు చెందిన 1269 విద్యార్థులు ఈ స్కాలర్షిప్‌టెస్ట్‌కి హాజరయ్యారని, నాలుగు విభాగాల్లో విజేతల్లో నిలిచిన 64 మంది విద్యార్థులకు నగదు ప్రశంసాపత్రాలు అందజేశారు. మోడరన్ అధినేత లయన్ జివి.రావు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ సిహెచ్.రాజేష్ నగదు పురస్కారం, మెమెంటో, మెడల్ అందజేసి శాలువాతో సత్కరించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఫీజు రాయితీ అందజేస్తామని పేర్కొన్నారు. అనంతరం లక్కీ డ్రా తీసి 8 మంది విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫ్రీ ఎడ్యుకేషన్ ఇస్తున్నట్లు ప్రకటించారు. మోడరన్ జూనియర్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ పిఎస్.ప్రకాష్, ఇంటర్మీడియట్ విద్యార్థులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



క్రికెట్ ఆడుతూ... ఉరితాళ్లకు వేలాడుతూ

20వ రోజు కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి-యంత్రాంగం

డిమాండ్ల పరిష్కారంకోసం అంగన్‌వాడీలు సమ్మె ఆదివారం 20వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా తమ డిమాండ్లు పరిష్కరించాలని ఉరితాళ్లు బిగించుకుని, సెల్‌ఫోన్లు, చీరలకు పూజలు చేసి, క్రికెట్ ఆడుతూ అంగన్‌వాడీలు నిరసన తెలిపారు.

మండపేట మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా ఆదివార చీరలు, సెల్‌ఫోన్‌లకు పూజలు చేశారు. పలువురు అంగన్‌వాడీ నాయకులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తుంటే మంత్రి ఉషశ్రీ చరణ్ కోట్లు ఖర్చుపెట్టి చీరలు, సెల్ ఫోన్లు మీకు అందజేశామని చెబుతూ ఉండడం విడ్డూరంగా ఉందన్నారు. వాటిని పూజించడం తప్ప మరి దేనికి పనిచేయవన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 20 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. సమ్మెను మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడిలు ఆదిలక్ష్మి, బేబీ, వజ్రం, సూర్యకుమారి, కుమారి తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలంటూ చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు ఉరి తాళ్లు బిగించుకుని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. సుమారు 20 మంది ఉరితాడు బిగించుకుని ఉదయం నుంచి సాయంత్రం వరకు వాటికి వేల పడుతున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియూ జిల్లా కార్యదర్శి నూకల బలరాం మాట్లాడుతూ ప్రభుత్వం ఇ ప్పటికైనా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని 20 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అన్నారు. అటు గ్రామాల్లోనూ అంగన్‌వాడీ సెంటర్లో తేరుచు కోక పోవడంతో చిన్నారులు, బాలింతలు, గర్భిణులు పౌష్టికాహారం కోసం ఎదురుచూస్తున్నారని, వెంటనే సమస్యలు పరిష్కరించి అంగన్‌వాడీ వర్కర్లను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకులు దుర్గ మాట్లాడుతూ ప్రభుత్వం సమ్మె పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తోందన్నారు. సిఎం జగన్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వెంటనే జీతాలు పెంచి సమ్మెను విరమింపజేయాలని కోరారు. కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణం కె.గంగవరం, రామచంద్రపురం రూరల్ మండలం నుంచి సుమారు నాలుగు వందల మంది అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు సమ్మెలో పాల్గొన్నారు.**ముమ్మిడివరం** అంగన్ వాడీల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మెను కొనసాగిస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీ కార్యకర్తలు మరియు సహాయకులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 20వ రోజుకు చేరుకుంది. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అధ్యక్ష కార్యదర్శులు దుర్గా మల్లేశ్వరీ, జయలక్ష్మి ఆధ్వర్యంలో 20 రోజులుగా జరుగుతున్న రిలే నిరసన దీక్షలలో భాగంగా అంగన్‌వాడీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జాతీయ రహదారి 216 పై క్రికెట్ ఆ నిరసన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి సానుకూల దక్పథంతో అంగన్ వాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు, సమాన పనికి సమన వేతనం, గ్రాట్యుటీ అమలుతో పాటు ఉద్యోగ భద్రత వంటి హామీలు అమలు చేయాలని లేని పక్షంలో సమ్మెను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ రిలే దీక్షలో సుబ్బలక్ష్మి, హైమావతి, టి.శ్రీదేవి, తలుపులమ్మ, జి.మంగాయమ్మ, విజయ రత్న కుమారిలతో పాటు సుమారు 500 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు సహాయకులు తదితరులు పాల్గొన్నారు.**అమలాపురం** అంగన్‌వాడీ యూనియన్ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ ప్రభుత్వం సమ్మె పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తోందన్నారు. సిఎం జగన్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వెంటనే జీతాలు పెంచి సమ్మెను విరమింప చేయాలని అమలాపురం ప్రాజెక్టు అంగన్వాడి కార్యకర్తలు కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ అంగన్‌వాడీ వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మె ఆదివారం 20వ రోజుకు చేరుకుంది. తమ సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్‌వాడీల ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఖాళీ కంచాలు మోగిస్తూ ఈ సందర్భంగా నిరసన తెలిపారు.ఈ సమ్మె శిబిరంలో పి.అమూల్య, విజయ, రత్నకుమారి, మణిమాల, దైవకప, బేబీ గంగారత్నం, ఐసిడిఎస్ ప్రాజెక్టుకు పరిధిలోని అంగన్‌వాడీఅ టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.



రామచంద్రపురంలో ఉరితాళ్లు బిగించుకుని అంగన్‌వాడీల నిరసన

మామిడికుదురు మామిడికుదురు తహశీల్దార్‌కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 20వ రోజు కొనసాగింది. నిరసన శిబిరానికి స్కూల్ వర్కర్స్ వచ్చి మద్దతు తెలిపారు.



ముమ్మిడివరంలో 216వ నెంబర్ జాతీయ రహదారిపై క్రికెట్ ఆడుతూ అంగన్‌వాడీల నిరసన



అమలాపురంలో అంగన్‌వాడీల నిరసన



మండపేటలో చీరలు, సెల్‌ఫోన్లకు పూజలు చేస్తున్న అంగన్‌వాడీలు



మామిడికుదురులో అంగన్‌వాడీల నిరసన

విద్యతో సమాజ నిర్మాణానికి పునాది

శ్రీ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ రమాదేవి

ప్రజాశక్తి-అంబాజీపేట

మెరుగైన సమాజ నిర్మాణానికి విద్య పటిష్టమైన పునాది అని శ్రీ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ మోకా రమాదేవి సత్తిబాబు అన్నారు. అంబాజీపేట జిల్లా పరిషత్ హైస్కూల్ నందు శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు నందిపు వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం గ్రూప్ -1, 2 పరీక్షలకై నమోనా పరీక్ష మరియు అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రమాదేవి మాట్లాడుతూ ఉన్నతమైన విద్య, నైతిక విలువలను, జీవన విలువలను, అందిస్తుందన్నారు. ట్రస్టు నిర్వహించిన రాత పరీక్షకులకు 400 మంది హాజరు కాగా పాస్ అయిన వంద మందికి ఉచిత స్టడీ మెటీరియల్ సెట్ లను ఆమె అందించారు. అందులో మరో 100 మందిని ఎంపిక చేసి ఉచితంగా కోచింగ్ ఏర్పాటు చేశామని, ఆన్లైన్ క్లాసులు కూడా ఉంటాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్నత శిఖరాల్లో నిలవాలని ఆమె ఆకాంక్షించారు. ఎస్‌సి వెల్ఫేర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోసంగి బంగార్రాజు మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాల నుంచి ఎంతోమందికి శిక్షణ ఇచ్చి ఉన్నత స్థాయి ఉద్యోగాలలో స్థిరపడ్డారన్నారు. ట్రస్ట్ ద్వారా మెటీరియల్, శిక్షణ పొంది ఎస్ఐ ఉద్యోగాలు పొందిన వారిని సన్మానించి అభినందించారు. 2024 లో ఇంటింటా ఆనందాలు ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ ట్రస్ట్ ఛైర్మన్ రమాదేవి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి డి.వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యుడు బూడిద వరలక్ష్మి, సొసైటీ ఛైర్ పర్సన్ డి.సత్యమోహన్, జిల్లా ఆర్గనైజింగ్ సభ్యులు గెడ్డం ప్రదీప్, పరమట నాని, కోట విజయారావు, వెన్నపు సత్యనారాయణ, వీరిన గోపాలం,గూటం సాయి, హైస్కూల్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ట్రస్ట్ ఛైర్మన్ మోకా రమాదేవి

ర్యాలిలో ఫిజియోథెరపీ వైద్యశిబిరం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ర్యాలీలో స్థానిక మ్యాజిక్ హౌస్ వద్ద అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంగ్లాండ్ రిజిస్టర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మోహిత్ ప్రత్యేక ప్రతిభావంతులకు ఆధునిక ఫిజియోథెరపీ టెక్నిక్స్‌తో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మోహిత్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిభావంతులపై వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఐ ఈ ఆర్ టి టీచర్ అరుణ , మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

సారా స్థావరాలపై దాడులు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

పేరవరం గ్రామ శివారు నాటు సారా తయారుచేసి విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో ఆదివారం ఎస్ఐ బివి.కిరణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి సారా బట్టీలపై దాడులు చేశారు. నాటు సారా తయారు చేయడానికి సిద్ధంగా ఉంచిన 240 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి 10 ప్లాస్టిక్ డబ్బాలను స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తోపులాటలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండల పరిధిలోని మలకపల్లి గ్రామంలో గల ఆంధ్ర ఎవాంజలికల్ లూథరన్ చర్చిలో ఆదివారం జరిగిన తోపులాటలో ఒక వ్యక్తి మృతి చెందాడని తాళ్లపూడి ఎస్ఐ కెవి.రమణ తెలిపారు. గ్రామానికి చెందిన దేశాభత్తుల రమణ(50) ఎప్పటిలాగానే ఆదివారం చర్చికి వెళ్లాడు. అయితే చర్చిలో రెండు వర్గాల మధ్య గొడవ జరుగుతుండడంతో విడ తీయడానికి వెళ్లిన రమణ ఊపిరాడక అపస్మారక స్థితిలోకి వెళ్లి మరణించాడని ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

తేనెటీగల దాడిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రౌతులపూడి

మండల కేంద్రమైన రౌతులపూడి గ్రామానికి చెందిన మలిరెడ్డి చిట్టిబాబు (48) ఆదివారం తేనెటీగలు దాడి చేయడంతో మృతి చెందారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు మతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి జగ్గంపేట రూరల్

మండల కేంద్రమైన జగ్గంపేట గోకవరం రహదారిలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మన్యవారిపాలెం గ్రామానికి చెందిన ఇందుమల్లి కృష్ణ బైకుపై జె. కొత్తూరు నుండి జగ్గంపేట వైపునకు వెళుతుండగా ఎదురుగా బైక్‌పై వస్తున్న ముగ్గురు యువకులు ఢీ కొట్టారు. దీంతో కృష్ణ కాలికి బలమైన గాయమైంది. క్షతగాత్రుని ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగార్జున రాజు తెలిపారు.

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

సమాచార శాఖ డిడి నాగార్జున





ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ జిల్లా సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ దాసరి నాగార్జున తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఆధ్వర్యంలో త్వరలోనే అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ జిల్లాలో ఇళ్ల స్థలాలు మంజూరు అవుతాయని చెప్పారు. ఇంకా జర్నలిస్టుల కోసం అమలవుతున్న వివిధ కార్యక్రమాలను ఆయన వివరించారు.

జర్నలిస్ట్ హౌస్ సైట్స్ పథకం గురించి చెప్పండి.

అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలను ఇవ్వనుంది. ఇప్పటికే జిఒ కూడా విడుదల అయింది. ఆ మేరకు కాకినాడ జిల్లాలో ఇప్పటి వరకు 282 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఇంకా మిగిలిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ నెల 6వ తేదీ వరకూ గడువు ఉంది. ఇప్పటి వరకూ దరఖాస్తు చేసిన వారి ప్రాథమిక పరిశీలన పూర్తయిన వాటి వివరాలను విజయవాడ పౌర సంబంధాల శాఖ కమిషనర్ తదుపరి పరిశీలన కోసం జాబితాను మాకు పంపారు. ఇంకా జాబితాలో పేర్లు ఉన్న వారు ఆన్‌లైన్ దరఖాస్తు సంతకం చేసిన హార్డ్ కాపీని, దరఖాస్తుదారు ఆధార్ కార్డు కాపీ (దానిపై ప్రస్తుత కాంటాక్ట్ అడ్రసు, కాంటాక్ట్ ఫోన్ నంబరు తప్పని సరిగా రాయాలి) దరఖాస్తుదారు భార్య లేదా భర్త ఆధార్ కార్డు కాపీ, దరఖాస్తుదారు 2023-24 అక్రిడిటేషన్ కార్డు కాపీలను జతపరచి నిర్దేశించిన గడువులోగా మా కార్యాలయంలో అందజేయాలి.

ఇళ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియ ఎంతవరకు వచ్చింది.

ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, డిఆర్ఒ, కాకినాడ, పెద్దాపురం ఆర్‌డిఒలు, సమాచార శాఖ డిడిగా నేను, ఎంపిక చేసిన ముగ్గురు జర్నలిస్టులతో హౌస్ సైట్ కమిటీలో ఉన్నారు. గత నెల 29న మొదటి సమావేశం జరిగింది. హౌస్ సైట్స్ గుర్తించి మంజూరు ప్రక్రియను వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అందిన దరఖాస్తులను కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ పరిశీలించి అర్హతలను గుర్తిస్తుంది.

బస్సు పాసుల గడువు ఎప్పటి వరకు పెంచారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు మంజూరు చేసిన జర్నలిస్టుల బస్సు పాసుల గడువు డిసెంబరు 31తో ముగిసింది. మరో ఏడాది పాటు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆర్‌టిసి అధికారులకు ఇప్పటికే జర్నలిస్టుల జాబితాను పంపించాం. జనవరి 1 నుంచి ఆర్‌టిసి అధికారులు బస్సు పాసులు జారీ చేస్తారు.

వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ఎలా అమలవుతుంది.

అక్రిడిటేషన్ కార్డు పొందిన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకూ ఈ హెల్త్ స్కీమ్ వర్తిస్తుంది. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న 125 మంది కొత్తవి, రెన్యూవల్ చేసుకున్న వారి కార్డులు జారీ చేశాము. ఇంకా మిగిలిపోయిన వారి జర్నలిస్టుల కాంట్రిబ్యూషన్ రూ.1,250తో చలానా తీసుకుని సంబంధిత వివరాలు అందజేసిన వారికి హెల్త్ కార్డులు అందజేస్తాము. ఇవి మార్చి 31 వరకూ పని చేస్తాయి. మళ్లీ ఏప్రిల్ నుంచి వచ్చే మార్చి వరకూ మళ్లీ చలానా తీసుకోవాల్సి ఉంటుంది. జర్నలిస్ట్ ఆరోగ్య బీమా పథకం జర్నలిస్ట్‌, వారి భార్య/భర్త, పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రులకు వర్తిస్తుంది. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం ప్రీమియం రూ.2,500 కాగా ఇందులో ప్రభుత్వం రూ.1,250 చెల్లిస్తోంది.

జిల్లాలో అక్రిడేషన్లు ఎంతమందికి ఇచ్చారు.

ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం కాకినాడ జిల్లాలో కలెక్టర్ కృతికా శుక్లా చైర్మన్‌గా ఉన్న కమిటీ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు వివిధ సంస్థల పరిధిలో 506 అక్రిడిటేషన్లు మంజూరు చేశాం. జిఒ ప్రకారం ఇంకా అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేస్తాం. ఫ్రీలాన్స్ కోటాలో కూడా కొంతమంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందజేశాం.



కేక్‌కట్‌చేస్తున్న అభిమానులు

ఆర్.నారాయణమూర్తి పుట్టిన రోజు

ప్రజాశక్తి- రౌతులపూడి

సినీ దర్శక నిర్మత, పీపుల్ స్టార్ ఆర్ నారాయణమూర్తి పుట్టిన రోజు వేడుకలను ఆదివారం మండల కేంద్రమైన రౌతులపూడి మార్కెట్ సెంటర్‌లో ఆయన బంధువులు రౌతులపూడి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. ఈ కార్యక్రమంలో నారాయణమూర్తి సోదరుడు రెడ్డి బుల్లబ్బాయి పలువురు యువత పాల్గొన్నారు.

ఘనంగా ఉయ్యాల తాళ్ల ఉత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం-జగ్గంపేట రహదారిలోని సత్తమ్మ అమ్మవారి ఆలయం వద్ద సంక్రాంతి పర్వదినాల్లో నిర్వహించే జాతర సందర్భంగా ఆదివారం అమ్మవారి ఉయ్యాల తాళ్ల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఉయ్యాల తాడి చెట్లను ఊరేగింపుగా అమ్మవారి ఆలయం వరకు తీసుకువచ్చి ఉయ్యాల ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ ఉత్సవం పొడవునా డప్పుల దరువులు, గరగ నృత్యాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో వైస్ చైర్మన్ సాయి ప్రసాద్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆసాదులు పప్పుల నాగరాజు, పప్పుల సత్తిబాబు పాల్గొన్నారు.

ఘనంగా కనకమహాలక్ష్మి గ్రామోత్సవం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట బళ్ల మార్కెట్ సెంటర్‌లో ఉన్న కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాస వార్షిక బ్రహ్మోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు సన్నిధి రాజు అంజిబాబు ఆధ్వర్యంలో పూజలు చేశారు. రథోత్సవంలో గరగ నాట్య బందం, రామదండు బ్యాండ్ మేళాలు చూపరులను ఆకట్టుకున్నాయి. గ్రంధి వాసు, పెద్దిరెడ్డి శ్రీనివాసు, గోవిందు కారుకొండ వెంకటేశ్వరరావు, పెద్దిరెడ్డి సూర్యనారాయణ, బొండా సత్యనారాయణ, ఆట్ల సత్తిబాబు, కంచర్ల తాతాజీ, పాల్గొన్నారు.

వేడకగా మురారి దుర్గమ్మ జాతర

ప్రజాశక్తి-గండేపల్లి

మురారి గ్రామ శివారులో మామిడి తోటలో ఉన్న దుర్గమ్మ అమ్మవారి జాతర ఆదివారం ఘనంగా జరిగింది. ఈ తీర్థ:లో వేల సంఖ్యలో ప్రజలు పాల్గొని మొక్కుబడులు తీర్చుకునా్రు. జగ్గంపేట సిఐ లక్ష్మణరావు, ఎస్‌ఐలు ఎన్.రామకృష్ణ, వై.గణేష్ కుమార్ బందోబస్తు నిర్వహించారు.

అమృత్ భారత్ రైలుకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ప్రధాని నరేంద్ర మోడీ శనివారం మాల్దా జంక్షన్‌లో ప్రారంభించిన అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆదివారం సామర్లకోట చేరుకుంది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు సామర్లకోట రైల్వే స్టేషన్‌కు చేరుకుని స్టేషన్ మేనేజర్ రమేష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పేద ప్రజలు వేగవంతమైన ప్రయాణాన్ని సాగించేందుకు వీలుగా ఈ రైలును ప్రారంభించినట్లు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేటుకూరి సూర్యనారాయణ రాజు తెలిపారు. రైలు పైలెట్లకు సాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. వైడి.రామారావు, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, తుమ్మల పద్మజ, మాలకొండయ్య, రైల్వే ఎడిఇ ఎన్.శివ ప్రసాద్, రామస్వామి పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

వాసవి క్లబ్ కపుల్స్ సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

వాసవి క్లబ్ ప్లాటినం కపుల్స్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ గవర్నర్ గోకవరపు సుభాష్ అన్నారు. ఈ మేరకు ఏలేశ్వరం నూతన కార్యవర్గ ఎంపిక కార్యక్రమానికి ఆదివారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నావారిని ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం నూతన కార్యవర్గం ఎంపిక చేస్తున్నామన్నారు. గతంలో సేవలందించిన వారికి మండల జిల్లా రాష్ట్రస్థాయి పదవులు నియామకాలు ఉంటాయన్నారు. పేదలకు విపత్కర పరిస్థితులలో సేవలందించడమే క్లబ్ ముఖ్య ఉద్దేశం అన్నారు. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కొత్త సమీర్ ఉమా, ఊర మణికంఠ సుప్రియ, కోశాధికారిగా మండ వీరేష్ జ్యోతి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో వైస్ గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, డిస్ట్రిక్ట్ ఇన్చార్జ్ వెల్లంపల్లి మురళి, మామిడిపాక సతీష్ ఉన్నారు.



శిథిలావస్థకు చేరిన పశువుల ఆసుపత్రి

శిథిలావస్థలో పశువుల ఆసుపత్రి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

ప్రారంభించిన 7 సంవత్సరాలకే శిథిలవస్థకి చేరింది పశువుల ఆసుపత్రి. మండల కేంద్రమైన జగ్గంపేటలో పశువుల ఆసుపత్రి భవనం 7 ఏళ్లకే శిథిలావస్థకు చేరుకుంది. ఆస్పత్రిలో పనిచేస్తున్న ఉద్యోగులు ఈ భవనం ఎప్పుడు ఏ రకంగా పెచ్చులూడతాయనే భయంతో ఉద్యోగాలు చేస్తున్నారు. జగ్గంపేట, గండేపల్లి మండలాలకు ప్రధాన ఆసుపత్రిగా ఉన్న పశువుల ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవనం నిర్మించేందుకు గత 2011లో మాజీ మంత్రి తోట నరసింహం రూ.13.38 లక్షల నిధులతో శంకుస్థాపన చేశారు. ఆ భవనాన్ని 2016 సెప్టెంబర్‌లో ప్రారంభించారు. ఇప్పటికీ ఆ భవనం నిర్మించి ఏడేళ్లుఅయ్యింది. ఇప్పుడు ఆ భవనాన్ని చూస్తే ఎక్కడికక్కడ స్లాబ్ పెచ్చులు ఊడి పోవడంతో పాటు, గోడలు బీటలు వారాయి. నిర్మించిన కాంట్రాక్టర్ నాణ్యత లోపంతో నిర్మించడంతో బీటలు వారాయని పలువురు పేర్కొంటున్నారు.



కల్వర్టును ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ జగ్గిరెడ్డి

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ మరియు కొత్తపేట ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు . ఆదివారం ఆయన మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులిదిండి గ్రామంలో రూ.9లక్షలతో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం బిల్డింగ్ నందు చేపట్టిన మరమ్మతుపనులను మరియు నూతనంగా నిర్మించిన షెడ్డును. మరియు రూ.5లక్షలతో నిర్మించిన కల్వర్టును ఆయన ప్రారంభించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచులు కనుమూరి సీతా సుందరకుమారి, వేముల శ్రీనివాస్, ఎంపిపి కుండా అన్నపూర్ణ, జెడ్‌పిటిసి సభ్యుడు బోనం సాయిబాబా, మండల వ్యవసాయ సలహా కమిటీ ఛైర్మన్ కనుమూరి శ్రీనివాసరాజు, కొల్లి సామ్సన్, తదితరులు పాల్గొన్నారు.

అవినీతిమయంగా వైసిపి పాలన

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

వినీతిమయంగావైసిపి ప్రభుత్వ పాలన సాగుతుందని ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు ఆరోపించారు. ఆదివారం నల్లూరులో టిడిపి జనసేన సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరారవు, జనసేన పార్టీ ఇంచార్జ్ వేగుళ్ల లీలా కష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అసమర్ధ పాలన పై ప్రజలకు విరక్తి కలిగిందని విమర్శించారు. గ్రామంలోని వార్డుల్లో ఇంటింటా తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అవలంబిస్తున్న విధివిధానాలను ప్రజలకు వివరించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు నిలిచిపోతాయని వైసిపి చేస్తున్న ఆరోపణలు అవాస్తమన్నారు. చంద్రబాబు పథకాలు అన్నింటిని పారదర్శకతతో కొనసాగిస్తారని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ అశోక్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి - యానాం

యానాం ప్రజలకు, కార్యకర్తలకు, అభిమానులకు అందరికీ యానాం ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. సోమవారం ఉదయం నుంచి తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని అయితే ప్రజలెవరూ కూడా శాలువాలు అలాగే పూలదండలు తీసుకురావద్దని మనవి చేశారు. ఈ విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.

మున్సిపల్ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి



ముమ్మిడివరంలో మున్సిపల్ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన



మండపేటలో పారిశుధ్య కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాశక్తి-యంత్రాంగం

తమ డిమాండ్లు నెరవేర్చాలని మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమ్మె ఆరోరోజుకు చేరింది.

మండపేట తమ సమస్యల తక్షణం పరిష్కరించాలని మున్సిపల్ కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి మాట్లాడుతూ నిత్యం పట్టణ పరిశుభ్రత కోసం వారి ప్రాణాలను ఫణంగా పెట్టి పని చేసే పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా కార్మికుల తల రాతలు మారడంలేదన్నారు. కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలని, సిఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నెరవేర్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఇఎస్ఐ, పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. మరిన్ని సంఘాలను కలుపుకొని డిమాండ్ల సాధన లక్ష్యంగా సమ్మె ఉధృతం చేసేందుకు ముందుకు సాగుతున్నామని అన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు కొమరపు నరేంద్ర కుమార్, బంగారు కొండ, లోవరాజు, విజయ్, సవరపు సరోజినీ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** మున్సిపల్ కార్మికుల సమ్మె ఆదివారం ఐదో రోజుకు చేరుకుంది. సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె లో జిల్లా కార్యదర్శి నూకల బలరాం, గోరిపర్తి నాగభూషణం, కవల రాంబాబు, యుటిఎఫ్ నాయకులు గోవిందరావు మాట్లాడారు. సమ్మెలో పిల్లి వెంకటరావు, గుత్తుల తాతారావు, మేడిశెట్టి నాగబాబు, గోరిపర్తి భీమశంకర్, ముత్యాల నాగరాజు, గూడుపు చిన్న అప్పారావు , మందపల్లి వినోద్ పాల్గొన్నారు. **ముమ్మిడివరం** సిఎం జగన్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దుర్గా ప్రసాద్ డిమాండ్ చేశారు. ముమ్మిడివరంలో కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. వీరికి 20 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్ వాడీలు సంఘీభావం తెలిపారు. సమ్మె చేస్తున్న కార్మికులకు వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు పాము బాలయ్య, రిటైర్డ్‌ఉపాధ్యాయుడు మరియు టిడిపి నాయకుడు జనిపల్లి సత్యనారాయణ మద్దతు తెలిపారు.ఈ సమ్మెలో మున్సిపల్ కార్మికులు ఎస్.అరుణ్ కుమార్, నక్కా అరుణ్ కుమార్ ఎ ఈశ్వర్ గోవింద్ నిమ్మకాయల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'ఎస్ఎస్ఎ' ఉద్యోగులకు భద్రత కల్పించాలి



ఎస్ఎస్ఎ ల సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

సమగ్ర శిక్ష లో పని చేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి మరియు ప్రాజెక్ట్ అంగన్‌వాడీలు డిమాండ్ చేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఎయిమ్స్ కళాశాల లోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో రాష్ట్ర జెఎసి పిలుపులో భాగంగా చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 12వ రోజుకు చేరింది.ఈ సమ్మెకు ప్రాజెక్టు అంగన్ వాడి అధ్యక్ష కార్యదర్శులు దుర్గా మహేశ్వరి మరియు జయలక్ష్మీల బందం సంఘీభావం తెలిపింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ఎస్ఎ ఉద్యోగులను విద్యాశాఖ లో విలీనం చేసి వారిని క్రమబద్ధీకరించే చర్యలు చేపట్టాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలకు పెంచాలని, హెచ్‌ఆర్ పాలసీని అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య దోరణి తోనే సమ్మె చేస్తున్నామని, తమ సమస్యలను మానవతా దక్పథంతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవా లన్నారు. ఈ సమ్మెకు సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి ఆదివారం పలువరు దాతలు అందజేశారు. రాజమహేంద్రవరానికి చెందిన ఐనగడ్డ శ్రీ రామరాజు, భాను దంపతులు రూ.1,0,1116, భీమవరం శ్రీరామపురానికి చెందిన చెందిన ఎ.వెంకట నాగ రవీందర్ రూ.10,116 ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఇఒ సత్యనారాయణ రాజులకు అందజేశారు. దాతలకు స్వామివారి చిత్రపటాలు అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

పంచాయతీరాజ్ రాష్ట్ర సదస్సు విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్



పెద్దిరెడ్డి రాము

జనవరి 3న మంగళగిరిలో జరిగే రాష్ట్ర స్థాయి పంచాయతీరాజ్ సదస్సును విజయవంతం చేయాలని అమలాపురం నియోజకవర్గ సర్పంచుల సమైక్య అధ్యక్షులు పెద్దిరెడ్డి రాము పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ మంగళగిరిలోని సికె కన్వెన్షన్ సెంటర్ లో ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవిబి. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు ను ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ వారు ఆహ్వానించారని తెలిపారు. గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేని పరిస్థితిలో సర్పంచులు ఉన్నారని, అందుకే పార్టీలకతీతంగా జరిగే ఈ సదస్సు కు రాష్ట్రంలోసర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్స్ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



వైసిపి జెండాను ఆవిష్కరిస్తున్న పిల్లి సూర్యప్రకాష్


9వ వార్డులో వైసిపి జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణం లోని 9వ వార్డు శాంతినగర్ లో వైసిపి జెండాను పిల్లి సూర్య ప్రకాష్ ఆదివారం ఆవిష్కరించారు. స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వైసిపి జెండాను సూర్యప్రకాష్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు వార్డు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రమణారావు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం



'గుడ్‌సీడ్' అందించిన స్వీట్ బాక్సలు

క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా ఆయా గ్రామాల్లోని చర్చిల్లో అమలా పురం నియోజకవర్గం వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వేల కేజీల స్వీట్‌బాక్స్‌లు, పేదలకు దుప్పట్లు, చీరలను అందజేశారు. ఆదివారం ఆయా చర్చిల్లో స్వీట్ బాక్స్ లు నూతన సంవత్సర క్యాలెండర్ లను గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు గంటా లక్ష్మీప్రసాద్, కుంచే బాబులు, నేరేడుమిల్లి శ్రీను, పరమట రాజేష్, కంకి మనోజ్, కుంచే అర్జున్, దోనిపాటి రాంబాబు,పరమట జాన్, పోలినాటి భీమేష్ తదితరులు అందజేశారు.



దీప్తి విద్యాసంస్థల అధినేత సత్యనారాయణ దంపతులకు సన్మానిస్తున్న అపుస్మా నాయకులు

అందరికీ ఆదర్శనీయులు 'ధూళిపూడి'

ప్రజాశక్తి -మామిడికుదురు

విద్యా సేవే ప్రధాన ఆశయంగా విద్యా సంస్థ ఏర్పాటు చేసి ఎందరో విద్యార్థుల భవిష్యత్తు కు బంగారు బాట వేసిన దీప్తి విద్యా సంస్థల అధినేత ధూళిపూడి వీర వెంకట సత్యనారాయణ అందరికి ఆదర్శనీయమని అపుస్మా నాయకులు కొనియాడారు. ఇటీవల జాతీయ స్థాయిలో బ్రెయిన్ ఫీడ్ అవార్డు అందుకున్న డివిఎస్‌కు ఆదివారం దీప్తి విద్యా సంస్థల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో అపుస్మా రాజోలు డివిజన్ అధ్యక్షుడు, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆర్. గోపినాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వి.రమణారావు, జిల్లా నాయకులు టి.ఎస్.ఆర్.నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత రాజోలు డివిజన్ ప్రయివేట్ అన్ అయిడెడ్ పాఠశాలల యాజమాన్యాల సంఘం సమావేశం జరిగింది.

అనంతరం దీప్తి విద్యా సంస్థ అనుబంధ విద్యాలయాల సిబ్బంది ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో డివివి.సత్యనారాయణ, భ్రమరాంభ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోకా రంగారావు, అడబాల ఈశ్వరరావు, జక్కంపూడి శివప్రసాద్, ముత్యాల సత్యనారాయణ, డి.సునోజ, యక్కలదేవర నాగన్నబాబు, గుబ్బల మౌనికదేవి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు, వృద్ధులకు రగ్గుల పంపిణీ

ప్రజాశక్తి-అమలాపురం (అల్లవరం)

అల్లవరం మండలం గోడి మరియు బెండమూర్లంక గ్రామాలలో వికలాంగులకు, వద్ధులకు , అనాథలకు, వితంతువులకు బొమ్మి నరసింహమూర్తి మరియు మంగాయమ్మ ఫౌండేషన్ ద్వారా ఆ సంస్థ చైర్మన్, ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ సుమారు వందమందికి రూ.35వేలు విలువచేసే రగ్గులను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో దొమ్మేటి వెంకటేశ్వర రావు, రేవు శ్రీనివాస్, కడలి ప్రసాద్, ముసునూరి రాజు,ఉందుర్తి ప్రసాద్, ముమ్మిడివరపు పెద్దిరాజు, ముసునూరి ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.



రగ్గులు పంపిణీ చేస్తున్న ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్